# ఉత్ప్రేక్షలు…. ఉత్తుత్తి కబుర్లు

## కవికొండల వెంకటరావు

నే నొకరోజున కాలినడకను రాజమండ్రిలో నడుస్తూ వున్నాను. సర్వసాధారణంగా కాలినడకనే వెడుతూ వుంటాను. కాని ఆరోజున సాగడంలో, ఒక ప్రయోజనం ఆశించి నా విహారం పొడిగించాను. అదేమీ లేదు: - "వచ్చిన వరద ఏలాగూ వచ్చింది, తెచ్చిననష్టం ఏలాగూ తెచ్చింది నదీమతల్లి! అది ఎక్కడ గండికొట్టిందో ఆస్థలంఅయినా చూడవద్దా?": - అని - ఏదో గమ్యస్థానం పెట్టుకు, అదే పోవడం పోయాను పోతగల్లుంట!

పోతూవున్న కొద్దీ, పొడూగుతా, "చిన్నగండి పెద్దగండి, అబ్బోరబ్బో! ఎంత గండి పడింది!" అనేలా స్మశానాలచింత కొడపట్టి మహాగండి కనబడింది. బంటావాళ్ళు ఊరికే తవ్వి పోసేస్తూవున్నారు పొలంలో మట్టితీసి గట్టున; కంకరరాళ్లు మట్టేస్తున్నారు; ఎంజినీర్లు తనిఖీ చేస్తున్నారు; కంట్రాక్టర్లు సరఫరా చేస్తున్నారు. మట్టి నది వెనక్కి వెళ్లిన కొద్దీ, చెడుగుడు ఆటలో కవ్వింపులాగ దాపుగా 'దన్నుగా' కంచె కంప పన్నేస్తూ వున్నారు. అక్కడున్న ఒక్కడికీ ఊపిరాడటంలేదు. పని అంతే ఉక్కిరిబిక్కిరిగా వుంది.

ఒకడుమాత్రం, నిటాగ్గా నిలుచుంటే నిలువున్నర వున్నాడా అని అనిపించే పొడవుతో అంతకుతగ్గ వెడల్పు గల ఛాతీతో, ఎటుచూచినా కండే అన్నట్లు మంచి తిరిగి దండెతిరిగి, దైవికంగా అలవడ్డ ఆరోగ్యమూ అన్నంత అసమానదార్ఢ్యం గల నడుం మెడ గలిగి, భుజమ్మీద ఒక పార వేసుకు అట్టే నిలబడిపోయాడు.

"మాతో కలబడ్డానికి వచ్చావా? పనితో కలబడ్డానికి వచ్చావా నీవు?" అని అడిగేరు బంటావాళ్లు, ఆ విగ్రహపుష్టి నైవేద్యనష్టిలా దొంగచేవాణ్ణిచూచి. వాడు వెంటనేఅన్నాడు "నేనొంటిగాణ్ణి, మీరు పదిమంది, మీతో కలబడగలనా?" అన్నాడు. "అయితే పారుచ్చుకు పని సెయ్యి!" అన్నారుకూలీలు. "ఓరయ్యా! ఈపారకీపని సాలదు. ఇది 'విజేనగర'పార!" అన్నాడు వాడు. దానిమీద కంబరాక్టరు "అవితే, విజేనగరంనుంచి పారబుజాన్ని వేసుకు ఇంత దూరం వచ్చావా?" అన్నాడు. "మరేం టనుకున్నారు? ఈ యూరు అంతా మునిగిపోనాదన్నారు! మేడలు కూలాయన్నారు! మిద్దెలు తేలాయన్నారు! మనుష్యులు మట్టిలో కప్పడి తప్పలై, తెప్పలై, అప్పరమేడకెక్కిక, ఏమైనారో అన్నారు! - తీరా రయిల్దిగి పారేసుకు మెయినురోడ్డెంట వస్తునుగందా - ఒకడూ ఈ పారకు పనిచెప్పిన పాపాన్ని పోలేదు. మేడలాలాగే వున్నాయి. మిద్దెలెప్పట్లాగే మెరిసేని. మేకలు, కుక్కలు, ఆవులు, ఆంబోతులు, అన్నీ కొబడేని. బస్సులు, దిరాసులు, మా వూళ్లో లాగే వున్నాయి. నాపారకొక్కళ్ళూ, ఇంత దూరం నడిచి వచ్చినా, ఒక్కళ్ళూ, పని చెప్పినపాపాన్ని పోలేదు. బుస్సుమంటూ గంగ యీగండికుండా వచ్చిందా?" అంటూ విడ్డూరపోసాగాడు. వెంటనే ఒకవృద్ధుడు బంటాపని చేస్తూచేస్తూ, నడుమెత్తుకు తట్టదులుపుకుంటూ, గట్టెక్కి "నీవుఈపొద్దొచ్చినావునాగుంది. ఆపొద్దుంటే తెలిసేది! తెడ్డుకూ లొంగలేదు. తెరచాపకూ లొంగలేదు పొంగు! కనబడేవంతెనపై నింకా వొక గజమెత్తు లేచింది గంగ! వొంగున్నా అంకెలు కనబడలే! దిగమింగిందంటే నమ్ము వూరు వూరూను!" "మరింతమంది కనబడేరేం?" అన్నాడు క్రొత్తమనిషి. "ఎలా దిగమింగిందో అలా ఎగతేంచదంట్రా? మేమంతా ఆ వరదకు మునిగి, మళ్లా యివల బడి, పనిలో మునిగినవాళ్లమే! నీకిష్టముంటే ఒక పారమట్టి ఆగండి పూడేలా పొయ్యి! లేకుంటే పో" అన్నాడు.

అంతట్లో ప్రక్క నేవున్న పేపరుమిల్లు అయిదు కూసింది. ఎనిమిది గంటల పని చేసేశాం అంటూ, వొడళ్లు దులుపుకు తలలు దులుపుకు, బంటావాళ్ళు, స్త్రీలు పురుషులు, తట్టలుచ్చుకు, పని ముట్లు పుచ్చుకు, చలచలా గట్టెక్కేరు. ఒకడు, కుంటకొలిచిన గీతలబద్ధ బుజాన్నేసుకు "నీవెంత సేసు? నీ అందమెంత సేసు?" అని నడుస్తూవుంటే, మరొకడు, 'ద్రావిడీ స్తనగతి' నడచే యెమ్మెలాడివంక అదే చూపుగా చూసేడు. వాళ్లలో వాళ్ళ కొపరకాయింపులు లెక్కలోకి రావు. ఏ పమిటె కా పమిటె, ఏ పంచె కా పంచె, ఇటే పొబడ్డటు, మొగ ఆడ కలిసి మెలిసి కబురాడుకుంటూ పోతగట్టే గాజులమోత చేతు లూపుకుంటూ పోయేరు. కాని అందటి కళ్లూ మాత్రం ఒక్కమాటు ఊరికే పారట్టుకు నిలబడ్డ దూరదేశిపోణ్ణి కనుగొన్నాయి!

వా డప్పటికప్పుడే అదో 'సిలూటి' బొమ్మలా, సూర్యాస్తమానానికి ముందుగా కొబునలుపులోనికి, మారిపోయి, ఒక వంకరటింకర సమాధిమీద, వెనకా ముందూ చూడుకోకుండా కూర్చుండిపోయాడు.

అసలదంతా వో పెద్ద స్మశానము ఈ తోల్లనే సూచించాగా! కాని వరదచేత ఆ స్థలం అంతా సర్వసామాన్య సమ్మార్జనం, అంత్యక్రియలతో నిమిత్తం లేకుండా, గావింపబడి, మురికిలేక ముల్లులేక, ఎక్కడ కాలేసినా చదునే అన్నట్టుంది. ఒక్క పైనిచెప్పిన సమాధిమాత్రం, పెద్ద ఎత్తు మేడలా విలసిల్లిపోతూవుంది. జీవకళతో కూడా వుందా అన్నట్టు ఒక నూతనంగా నాటబడ్డ తులసిమొక్క చైతన్యం గొలుపుతూ వుంది. మొక్క మొరాయించుకున్న ఆ సమాధి, డేరా మేసుకూ విశ్రాంతి కళనున్న ఆ పారమనిషి, సమస్తం కూడా సూర్యాస్తమానంకు మునుముంకు స్థాపింపబడే జ్ఞాపకచిహ్నాలుగా గాన్పింపసాగాయి.

ఒక్కనిమేషంలో ఆ జాగా జాగృతిమయమైనట్టు, నిశ్శబ్దంపోయినట్టు, నీలనీలాంగకాగం గజ్జెలు కట్టుకు అవరిస్తు వున్నట్టు, కారణంలేని ఒక మహా ఘంటానాదం మాఱుమ్రోగ తొడగింది. అర్ధనారీశ్వరుడా సంధ్యను నిజంగా తాండవ లాస్యాలను జరిపి యీ యూరేడు లోకాల్ని ఏలుతూ వున్నాడా అని అనిపించింది. కోటిలింగాలు కాదు మట్టి

టిలింగా లొక్కుమ్మడి కుంభినిఅనే గంగా శంలో పోసి గలగల లాడించినట్టు గణగణ మనిపించినట్టు వేడుకైంది.

అటుచూశా డిటు చూశాడు, విజేనగరపు మగవాడు. ఎటుచూసినా విబరాని ఎన్ని మ్మలా చీకటికోణం తప్ప మరోటి తట్టలే! అయినా భయం లేదనుకొన్నాడు చేతిలో పార మెఱుగునే ప్రతిఫలించే కడసంజగడె నిడుపు చిఱు జేవురించి, చెవు లింకా నిక్కించేడు. తవిలింది చింతక్రింద ఓ సంభాషణ! "అదా యీదా కా సంగతి!" అని అనుకొన్నాడు.

అది పారమనిషికి సంభాషణ విసలా వినబడింది గాని, దారే పొయ్యేవానికి పాట!

"తాకితే తంగేడు
రేకలా కున్నాది!
అమ్మగారెట్టార?
అయ్యగారెట్టార?
ఆకో త్తకోక?
కొన్నట్టు లేదోలె!
కోరి దొంగాతినమ?
వి రిచ్చినా ఎరువు?
చారెడా? మూరెడా?"
"ఓరోరి! తాకకుర!
గోరు దిగుపోచరా!
రార! నిర్వాసులం!
వీకంకు దైతేమి?
మూరెంత యుంటేమి?
చీరదీ నీకేరు!"
"చీరతో జాకెట్టు?"—
అని చూచేడు ఓరఓర ప్రియుడు.
"ఎస్ అంటె చీరటా!
ఎస్ వన్ ఐవన్
అంటేను అన్నిటా!"—

అంది ప్రియురాలు, ఒసిలొసిలిపోయే కొచి చెంగు కుదుటుపఱచుకొంటూ.

అప్పటికి ఇద్దఱూ కూడా పదంనుండి వచ నంలో పడ్డారు. ప్రియుడు అనేడు "అన్నీ అంటె పంచికూడానా?" అని. "ఆఁ! పెర్మిట్ వుంటే సరి" అంది. "నీకో పెర్మిట్ నాకో పెర్మిట్ వుండాలా?" అన్నాడు. "నీకో పెర్మిట్ వుండాలి! నాకో పెర్మిట్ వుండాలి! మఱిన్నీ ఇద్దఱం నిర్వాసులం కావాలి!" అంది ప్రియురాలు. "మనం నిర్వాసులమే కదే, ఇల్లు కూలి, సమాధిపై నున్నప్పుడు?" అన్నాడు ప్రియుడు. అలా గనే సొప్పి నా పర్మిట్ నే నడుక్కోగలి గాను. నీకు సెపుదామంటే "సమాధిమీద మొగుడూ పెళ్ళాలా? అని అంటారేమో అని, ఉన్నగోడు సెడకుండా ఇవల కొచ్చాను 'కూ్యా' నుండి." అంది. "నీవు నిలబడ్డది మగ 'కూ్యా'వా? ఆడ 'కూ్యా'వా!"



"ఓ రయ్యా! ఈ పారకీపని సాలదు. ఇది విజేనగరప్పార!"

అని ప్రియుడడిగేడు. "మగ 'కూ్యా' అవితే చీరెల్లా యిచ్చేర్రా? ఆమాత్రం జ్ఞానం లేదూ? నీకు?" అని ప్రియుణ్ణి చెంపమీద వొక చిటికవేసి ఎక్కడలేని ప్రేమ వెలి బుచ్చుతూ ఆ అసుర సంజయొక్క మాయాంధకారంలో స్మశానంలోని సమాధి కాడకు జేర్చింది. చేరుస్తా అంది "ఈ సమాధి అంటూ ఆ సచ్చినోడెవరో కట్టబట్టి మనకు నిలవ నీడ అమిరింది అంది" ప్రేయసి.

ప్రియుడు "సచ్చినోడు సమాధి కట్టుకు చావడు. బతికున్నవాడే సచ్చినోడికి సమాధికట్టేడు." అంటూ ఎగువ కెక్కేడు తదాశ్రయం మీదకు.

"నిర్వాసుల కేది నెలవిస్తే అదే నీటుగా కనబడ్డది! ఇది స్మశాన సమాధి. పై పెచ్చు పడిపోతూవుంది చూచారా?" అన్నాడు పారమనిషి ప్రక్కకుదిగుతూ. "పడిపోతూ వుందా? ఈ సమాధి పడిపోతూవుందా?

## ఉత్ప్రేక్షలు.... ఉత్తుత్తి కబుర్లు

వరద తీసిపోనాక పడిపోతూవుందా?" అని దీపం జ్యోతి వెలిగిస్తూ, ఆడది పరకాయించి చూచింది. దీపం వెలుగున, చచ్చి సమాధి క్రింద కప్పెట్టబడ్డ వాని ఆత్మ, పైని నిలిచి మాట్లాడేవాళ్ల ఆత్మలు, ఒక్కలే అన్నట్టు కనబడ్డాయి!

నిలువునా నీరైపోతూ "మతి గత్యంతరం?" అని తలపోసేరు బ్రతికున్న ముగ్గురు. "ఆడిసేతిలో పారవుంది! నీవో తట్టు చ్చుకో! నేను మెట్టమీదుండి అందుకు నేను! సమాధిపడకుండా ఇసుక కూరుదాం!" అన్నాడు ప్రియుడు. ఆడది "నే నిప్పుడు తట్టతేనూ తేను! కట్టిన సీర విప్పాలేను! ఇసకూర్కురుతాను! గోదారమ్మ నీటితో ఎలా ముంచెత్తిందో ఇసకా, ఆలాగే ఇచ్చి వెళ్లింది. పారతో పదిలంగా తవ్విపోయరా బాబా! - నీ పెరవు? ఈపొద్దు ఈ సమాధి మీదకొక్కావు? నీ బరువుకే వొరిగిందేమో మా పెద్దలు కట్టిన యీ కట్టడంకూడాను. ఇక మిగిలేదేమిటి?" అంటూ ఆకాశవల యపు పడమటంచు కంటూ ఆలా ఆలా కను రెప్పల్ని గుప్పళించింది ఒక్క కన్నీటి చుక్క. ఆ కన్నీటిచుక్కలో కాపడిందా అన్నట్టు కనుగొన్నాడు, చంద్రకళ నొక దాన్ని, తొలిదాన్ని పరదేశి!"


అయితే వంకర సెందురు డెంతో సేపుండడు. దీపంజ్యోతి జాగుసేసినకొద్దీ పెద్దదయ్యేటట్టుంది. "పొయ్యి! సమాధి వొరక్కుండా తలుక్కుండా, మగో పార యిసుక!" అని అలసటలువో అడిగింది ఆడది "మీ దేవూరు బాబా ?" అని మళ్ళీని. "మాది విజేనగర" మన్నాడు. "అక్కడనుంచి యిక్కడి కెందుకొవచ్చావు?" అన్నాడు ఆడదాని కూడా కూడా వున్న మగాడు. "ఇదేం సెడ్డపనా?" అన్నాడు పొరుగూరన్న. వణకిపోయారు ప్రియు లిద్దఱూను.

పార బుజాన్నేసుకు ఏలా వచ్చాడో ఆలా పోతగట్టే మఱలిపోయేడు క్రొత్త మనిషి. క్రొత్తమనిషి ఘటి వెనక్కన్నా తిరిగిమాడకుండా అనుకునేడు—

"ఏడున్న సమాధి
నాడుండనీరు!
పడిపోను విడిపోను?
ఈ పార యిసుక
యిడమం టె పైసలా!
ఉనికి పని సెయ్యాల!
ఉత్తుత్తి కబురులా?"—

అని ఈలేసుకుంటూ తిరోహితుడయ్యేడు. ★


## కడుపులోని అస్వస్థతతో మీ నిత్య ఆనందమును చెడగొట్టుకొనవద్దు!



అజీర్ణము, గుండెమంట, లేక పైత్యమువల్ల బాధపడుతుంటే, తళతళ మెరయుచు పొంగు ఈనోస్ ఫ్రూట్ సాల్ట్ ఒక గ్లాసు మీరు పుచ్చుకోండి. దానికిగల అమ్ల వ్యతిరేక గుణము కడుపులోని "భారపు అనుభవమును" త్వరగా తగ్గించి మీరు ఉత్సాహంగా, సంతోషంగా ఉండుటలో సహకరించును. ఈనోస్ కాలేయమును మందముగా ఉండకుండునట్లుచేసి మీ మలాశయమును క్రమ స్థితిలో నుంచును. ఈనోస్ సేవించి జీవిత ఆనందమును అనుభవించుడు.

# ఈనోస్ 'ఫ్రూట్ సాల్ట్'

మిమ్ములను ఆరోగ్యంగా ఉత్సాహంగా ఉంచును

తాజా గుణము చిరకాలముండుటకుగాను సీసాలలో అమ్మబడును.

"ఈనో" మరియు "ఫ్రూట్ సాల్ట్" అను మాటలు రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కులు




ENO. 8163



## కుష్ఠు ★ బొల్లి

దగ్గిరా మేహమచ్చలు, సెగ, పవాయి వ్యాధులకు, గ్యారంటి చికిత్స, క్యాటలాగు ఉచితం. జి. వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) "భాస్కరాశ్రమము" గోపాలపురం. (తూర్పుగోదావరి)